క్లుప్తంగా

బీజేపీలో చేరిక



బీజేపీలో చేరిన వారితో మాజీ ఎంపీ వివేక్

మందమర్రిరూరల్: పట్టణంలోని దీపక్‌నగర్‌కు చెందిన పలువురు బీజేపీ పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీలో చేరగా వారికి మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ కన్వీనర్ అక్కల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్, నర్సింగ్ తదితరులు ఉన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న వాసవీ కపుల్స్ సభ్యులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మంచిర్యాల వాసవీ కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మంచిర్యాల జననీ వాలంటరీ బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరం నిర్వహించారు. వాసవీక్లబ్ అంతర్జాతీయ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రీ, వాసవీ కపుల్స్ క్లబ్ కోశాధికారి కొడిత్యాల శివప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ రీజినల్ చైర్మన్ రవీందర్, కార్యదర్శి శ్రీధర్, క్యాబినెట్ కార్యదర్శి శ్రీనివాస్, వాసవీ కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు అయిత శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి వెంకట శివప్రసాద్, సభ్యులు శ్రీనివాస్, అశోక్‌కుమార్, హరిప్రసాద్, శ్రీపతి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఐని సన్మానించిన కౌన్సిలర్లు

చెన్నూర్: పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్ శ్రీరాంపూర్ మహిళా పోలీసుస్టేషన్‌కు బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్తున్న సీఐని చెన్నూర్ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఆదివారం సీఐ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శంకర్, మహేశ్, రమేశ్, శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు రాంలాల్‌గిల్డా, సురేశ్‌రెడ్డి, వెంకటరాజం, మహేందర్, ఆరీఫ్, సతీశ్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

నెన్నెల: మండలంలోని జోగాపూర్ మత్తడి వాగు చెరువు కుడి కాలువకు మరమ్మతు చేయించాలని గొల్లపల్లి రైతులు ఆదివారం సర్పంచ్ ఇందూరి శశికళకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కుడి కాలువ తూము లోపల ఉన్న కాలువ పూర్తిగా కూలిపోవడంతో పొలాలకు సాగునీరు అందడం లేదన్నారు. పొట్ట దశలో ఉన్న వరి పంటకు నీరందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. వెంటనే మరమ్మతు చేయించాలని కోరారు. స్పందించిన సర్పంచ్ ఇరిగేషన్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఇందూరి రమేష్, చింత విఘ్నేష్, ముదాం రాజయ్య, రమేష్, మధునక్క, ప్రశాంత్, గంగయ్య, విష్ణువర్ధన్ ఉన్నారు.

ఆర్థికసాయం



జన్నారం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లకావత్ బాలునాయక్ కుటుంబానికి చింతగూడ గ్రామస్తులు అండగా నిలిచి ఉదారత చాటారు. బీఆర్‌ఎస్ నాయకులు, చింతగూడ పౌండేషన్, చింతగూడ వీడీసీ కలిసి రూ.34,100 ఆర్థిక సాయం అందజేశారు. వైస్‌ఎంపీపీ వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి అందరూ కలిసి ఆదుకోవడం అభినందనీయమన్నారు.

'పది' పరీక్షలపై అవగాహన



భీమారం: 'పది' పరీక్షల కోసం ఇష్టపడి చదివి, మంచి ఫలితాలు సాధించాలని ఎస్సై గట్ల సుధాకర్ విద్యార్థినులను కోరారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం 'పది' పరీక్షలపై అవగాహన కల్పించారు. విద్యార్థికి పదోతరగతి అనేది ఎంతో కీలకమైనదన్నారు. టీచర్ల పర్యవేక్షణలో చదువుకుంటూ సందేహాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం బాలికలకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. కార్యక్రమంలో షీం టీం ఇన్‌చార్జి, ఏఎస్సై శంకుతలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భయం వీడితేనే జయం



దండేపల్లిలో పదోతరగతి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు

దండేపల్లి: టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షలకు సమయం దగ్గరపడుతున్నా కొద్ది, విద్యార్థుల్లో ఆందోళన, భయం నెలకొంటుంది. అలాంటి వాటిని వీడితే విద్యార్థులు తప్పక విజయం సాధిస్తారని చెబుతున్నారు వ్యక్తిత్వ వికాస నిపుణులు బానవత్ ప్రకాశ్. విద్యార్థులు ఒత్తిడిని, భయాన్ని వీడేందుకు ఆయన పలు, సలహాలు, సూచనలు చేశారు. వాటిని టెన్త్, ఇంటర్ విద్యార్థులు పాటించి, మంచి మార్కులు సాధించాలంటున్నారు. ఒత్తిడికి గల కారణాలు, వాటిని ఎలా జయించాలో అనే దానిపై 'సాక్షి' కథనం.

- ఒత్తిడికి గురికావొద్దు
- వ్యక్తిత్వ వికాస నిపుణులు బానవత్ ప్రకాశ్
- వార్షిక పరీక్షల నేపథ్యంలో పది, ఇంటర్ విద్యార్థులకు సూచనలు

ఒత్తిడి లక్షణాలు..
విద్యార్థులు మానసిక, శారీరక ఒత్తిడికి గురికావడంతో కోపం రావడం, చికాకుగా ప్రవర్తించడం చేస్తారు. దీంతో ఏకాగ్రతను కోల్పోతారు. విశ్రాంతి లేనట్టుగా కనబడతారు. దేనిపై కూడా ఆసక్తి చూపలేక పోతారు. నిద్ర సరిగా పట్టదు. తలనొప్పి, ఒంటి నొప్పులు రావడం, జ్వరం వచ్చినట్లు అనిపిస్తుంది. వీటన్నింటితో పరీక్షలో పాసవుతానో, ఫెయిల్ అవుతానో అని భయం పట్టుకుంటుంది. పైగా చదివింది గుర్తుకురాకుండా అవుతుంది.

కారణాలు..
సమయపాలన పాటించక పోవడం, చదివినవి సరిగా అర్థం కాకపోవడం, సమయానికి సరిగా భోజనం చేయకపోవడం, పరీక్ష ఫెయిల్ అవుతాను అనే భయం పెట్టుకోవడంతో తీవ్ర ఒత్తిడికి గురవుతారు.

జయించాలంటే..
సమయపాలన పాటించాలి, మనస్సును కంట్రోల్‌లో పెట్టుకోవాలి. గంటల కొద్ది చదువుతూ ఉండకుండా, మధ్య మధ్యలో కొంత విరామం తీసుకోవాలి. సమయానికి తినాలి, నిద్రపోవాలి. వ్యాయామం చేయడం, పరీక్షల సమయంలో ఫోన్ వాడకుండా ఉంటే చాలా మంచిది.

పరీక్షకు వెళ్లేరోజు ఇవి పాటించాలి..

సంతోషంగా నిద్రలేవాలి. త్వరగా రెడీ అవ్వాలి. పరీక్షలకు కావాల్సినవి హాల్‌టికెట్, పెన్నులు సిద్ధం చేసుకోవాలి. అల్పాహారం తీసుకోవాలి. పరీక్ష సమయానికి అరగంట ముందే చేరుకోవాలి. పరీక్ష గదిలో కూర్చున్నాక రెండు నిమిషాల పాటు రిలాక్స్ అవ్వాలి. దీంతో కొంత ఒత్తిడిని జయించవచ్చు. ప్రశ్నపత్రం చూసిన తర్వాత కంగారు పడొద్దు. ప్రశ్నలన్నింటినీ ఒకసారి చదవాలి. ముందుగా వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. సమాధానాలు రాసేప్పుడు, చక్కని దస్తూరితో రాయాలి. సమయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి

సందేహాల నివృత్తికి..



పరీక్షలంటే భయపడేవారు, ఆందోళన చెందేవారు, తమలో కలిగే సందేహాలను, నేరుగా లేదా ఫోన్ ద్వారా సంప్రదిస్తే ఉచితంగా తగిన సలహాలు సూచనలు అందిస్తాను. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల లోపు సెల్:9398617711 నెంబర్‌లో సంప్రదించండి.
– బానవత్ ప్రకాశ్, వ్యక్తిత్వ వికాస నిపుణులు

కొనసాగుతున్న హాథ్ సే హాథ్ జోడో యాత్ర



నస్పూర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న సురేఖ

నస్పూర్: పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ హయాంలోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ తెలిపారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా ఆదివారం ఆమె పట్టణంలోని 13వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా కార్మిక వాడల్లో తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండారి సుధాకర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సురిమిల్ల వేణు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తాల్ల సంపత్‌రెడ్డి, నాయకులు దొమ్మటి కిరణ్, దారవేణ తిరుపతి, రామ్మూర్తి, దేవేందర్, రజిత సునిత, రాజేశ్వరి, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు విజయవంతం చేయండి



కరపత్రాలు విడుదల చేస్తున్న సంజయ్, నాయకులు

బెల్లంపల్లి: బీఆర్‌ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రంలో అప్పులు తప్పా, అభివృద్ధి కానరాకుండా పోయిందని తెలంగాణ టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు సంజయ్‌కుమార్ విమర్శించారు. బెల్లంపల్లి టీడీపీ కార్యాలయంలో ఆదివారం దివంగత ముఖ్యమంత్రి ఎన్టీరామారావు చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి ఇంటింటా టీడీపీ కార్యక్రమం ప్రారంభించారు. పాత బస్టాండ్ ఏరియా, బజారు ఏరియా ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో టీడీపీకి పూర్వవైభవం తీసుకురావడానికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ అమానుల్లాఖాన్, మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎండి షరీఫా, నాయకులు మచ్చయ్య, ప్రకాష్, బుకూర్, రాజలింగు, సంపత్, పెండ్యాల శ్రీనివాస్, లక్ష్మీరాజం, హసన్, లక్ష్మి, శోభ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సినిమాలు



మంచిర్యాల	
శ్రీనివాస	సార్
వెంకటేశ్వర	ఆర్‌ఆర్‌ఆర్
జెమిని సినిమా స్క్రీన్ 1	బలగం/ తూ జూతి మై మక్కర్
స్క్రీన్ 2	జంతు ప్రపంచం/సార్
లక్సెట్టిపేట	
మహానంద	ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు
జన్నారం	
రాఘవేంద్ర	ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు
చెన్నూర్	
శ్రీశ్రీనివాస	బలగం
బెల్లంపల్లి	
రామకృష్ణ	ఆర్‌ఆర్‌ఆర్
బాలాజీ	బలగం
సీసీసీ	
దేవి	జంతు ప్రపంచం
తిరుమల	సార్

– మంచిర్యాలటౌన్



పోచమ్మా.. దీవించమ్మా..!



నస్పూర్: పట్టణ పరిధిలోని నస్పూర్‌కాలనీలో ఊరు పోచమ్మ బోనాల జాతర అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహించుకున్నారు. పోచమ్మా.. దీవించమ్మా అంటూ భక్తులు ఆదివారం ఉదయం నుంచే అమ్మవారిని దర్శించుకోవడానికి ఆలయం వద్ద బారులు తీరారు. మహిళా భక్తులు బోనాలు నెత్తిన ఎత్తుకుని డప్పుచప్పుళ్ల మధ్య శివసత్తుల పూనకాలతో, పోతరాజుల విన్యాసాలతో పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించి, కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

సేవాలాల్ భక్తుల ప్రచారం



ప్రచారంలో సేవాలాల్ భక్తులు

జన్నారం: మండలంలోని కవ్వాల్, హాస్టల్ తాండా గ్రామాల్లో శ్రీ సేవాలాల్ మహారాజ్ దీక్ష పరులు బంజార సంస్కృతి సంప్రదాయాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సేవలాల్ మహారాజ్ భోగబండారో కార్యక్రమం చేపట్టారు. బంజార యువజన సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ.. సేవలాల్ గొప్పతనం, బంజార సంస్కృతి, సంప్రదాయాలను వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జగదాంబ భక్తురాలు లక్ష్మీబాయి, జగదాంబ సేవాలాల్ పూజారి అమర్‌సింగ్ నాయక్, బంజార సేవాసంఘం నాయకులు సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

పెద్ద పోచమ్మ బోనాలు



మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలో పెద్ద పోచమ్మ బోనాల ఉత్సవాలను పట్టణ ప్రజలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక రాంనగర్‌లో, 20, 21, 32వార్డులకు చెందిన భక్తులు పోచమ్మ దేవాలయం వద్దకు శోభాయాత్రగా వెళ్లి మేకలు, కోళ్లను వదించి తమ మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.

నరసింహస్వామి కల్యాణం



మందమర్రిరూరల్: పట్టణంలోని రెండో జోన్ రైల్వేస్టేషన్ రోడ్డులో గల వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారంలో లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి తరుపున గుగ్గిళ్ల వీణాదరి–రవీంద్రాచారి, అమ్మవారి తరుపున శ్రీపాద రమాదేవి- వెంకటేశ్వర్లు దంపతులు కల్యాణ తంతులో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అర్చకులు కుషకుమార్, కమిటీ సభ్యులు ముత్తోజు రాజు, కటుకోజ్వల వేణు, రాజయ్య, బ్రహ్మచారి, రాజేందర్, సతీష్, రమేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లి: క్రీడలు ఆడటం వల్ల ఆరోగ్యం పెంపొందుతుందని, విద్యార్థులు, యువకులు క్రీడల్లో రాణించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మున్సిపాలిటీలోని 19వ వార్డులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం పురస్కరించుకుని యువకులకు భారత జాగృతి ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ పోటీలు నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. క్రీడల వల్ల శారీరక ధృడత్వం ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నచ్చిన క్రీడలు ఆడి ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భారత జాగృతి రాష్ట్ర నాయకుడు సాజన్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ కొమ్ముల సురేష్, భారత జాగృతి శ్రేణులు శ్రీధర్, మౌనిక్, రాకేష్, వంశీనాథ్, ఖలీం, అనిల్, సుమంత్, మహంతి, రేవంత్, మనోజ్, వెంకటేష్, బీఆర్‌ఎస్‌వై, బీఆర్‌ఎస్‌వీ శ్రేణులు పాల్గొన్నారు.

పరామర్శ
వేమనపల్లి: మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ పురాణం లక్ష్మీకాంత్ కుటుంబాన్ని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరామర్శించారు. ఇటీవల ఆయన తండ్రి గుండయ్య అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాల అండగా ఉంటానన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మీనారాయణ, కుమ్మరి బాపు, జాహెద్‌అలీ, మాజీ కో ఆప్షన్ సభ్యుడు హమీద్‌ఖాన్ ఉన్నారు.

ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలి



వివిధ వేషధారణల్లో విద్యార్థులు

మంచిర్యాలక్రైం: విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకునేందుకు క్రీడలు, కల్చరల్ యాక్టివిటిస్ ఎంతో ఉపయోగ పడుతాయని రిటైర్డ్ పోలీస్ అధికారి గౌతంరావ్ అన్నారు. స్థానిక కాలేజీరోడ్‌లోని హ్యాపి స్కాలర్ స్కూల్ 21సంవత్సరాల స్కూల్ కార్నివాల్ కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యతో పాటు క్రీడా రంగాల్లోను రాణించాలన్నారు. అనంతరం స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు, నాటికలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ విక్రమ్ రావ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





వీడ్కోలు హంగామా

పాతమంచిర్యాల: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకుని ఉన్నతంగా రాణించాలని రీజినల్ ఇన్‌చార్జి రాజు, పాఠశాల హెచ్‌ఎం జోబిన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆదివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు బాల్య దశ నుంచే మంచి అలవాట్లు అలవర్చుకుని, సన్మార్గంలో నడవాలని సూచించారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్లు శ్రీ విద్య, లక్ష్మణ్‌రావు, కో ఆర్డినేటర్ శివకోటేశ్వర్‌రావు, డీన్ గజానంద్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీఆదివరాహస్వామి సేవలో ఎమ్మెల్యే



కమాన్‌పూర్(మంథని): మండలకేంద్రంలోని శ్రీ ఆదివరాహస్వామిని మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కల్వకుంట్ల వరప్రసాదాచార్యులు ఎమ్మెల్యే కుటుంబసభ్యులను సన్మానించి స్వామివారి చిత్రపటంతోపాటు తీర్థ ప్రసాదాలు అందించారు.

కొత్త విషయాలు నేర్చుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీఐ రాజ్‌కుమార్ గౌడ్

బెల్లంపల్లి: బెల్లంపల్లిలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ(సీఓఈ) కళాశాల వార్షికోత్సవాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి రూరల్ సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువు నేర్చుకునే వయస్సులో ఉత్తమ సహవాసం చేసిన వాళ్లు, జీవితంలో గొప్పగా ఎదుగుతారన్నారు. తమకు ఇష్టమున్న సబ్జెక్టులోని అంశాలను ఒకరికొకరు చర్చించుకుంటూ, కొత్త విషయాలు నేర్చుకోవాలని సూచించారు. ఉత్తమ బోధన అందిస్తున్న కళాశాల అధ్యాపకుల కృషి అభినందనీయమని ప్రశంసించారు. సీఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు కళాశాలలో జరుగుతున్న విద్యాబోధన, విద్యార్థులు సాధిస్తున్న ప్రగతిని వివరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో తాళ్లగురిజాల ఎస్సై రాజశేఖర్, సంక్షేమ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపల్ స్వరూప, చంద్రవెల్లి పీజీ హెచ్‌ఎం దుర్గం శ్రీనివాస్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు దాగం మహేష్, సీఓఈ వైస్ ప్రిన్సిపల్ కోట రాజ్‌కుమార్, జేపీపీ దాసం అజిత, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో విజేత జైపూర్ జట్టు

జైపూర్: మండల కేంద్రంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ముగిసాయి. పోటీల్లో 24జట్లు పాల్గొనగా పవర్‌ప్లాంట్, జైపూర్ జట్లు ఫైనల్‌కు చేరాయి. మొదట బ్యాటింగ్ చేసిన జైపూర్ జట్టు 12ఓవర్లలో 90రన్స్ చేయగా, పవర్‌ప్లాంట్ జట్టు 88పరుగులు చేసింది. మూడు రన్స్ తేడాతో జైపూర్ టీమ్ విజయం సాధించింది. విజేత జట్టుకు రూ.15వేలు, రన్నరప్ జట్టుకు రూ.5వేలు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అరవింద్‌రావు, స్థానిక సర్పంచ్ సువర్ణ, ఎంపీటీసీ లింగస్వామి, నిర్వాహకులు దిలీప్‌కుమార్, సంతోష్, క్రీడాకారులు పాల్గొన్నారు.